నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 11
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# అవినీతిపరులైన ప్రసన్న... విజయసాయిలను ఓడించండి

**-జన సముద్రాన్ని తలపించిన మైపాడు.**

**-నీలాంటి వాళ్ళను పది మందిని కొనగల మొగోడు కళ్యాణ్ రెడ్డి.**

**-వేమిరెడ్డి దంపతులకు జై కొట్టిన స్థానిక ప్రజలు**

**-భారీస్థాయిలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు**

**- అడుగడుగునా జన నీరాజనాలు.. జేజేలు పలికిన కార్యకర్తలు**







**ఇందుకూరుపేట (మేజర్ న్యూస్ )**మైపాడు ప్రాంతం వేమిరెడ్డి దంపతుల రాకతో పులకించిపోయింది. అడుగడుగునా పసుపు తోరణాలతో మైపాడు గ్రామం ముస్తాబు కాగా,నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ప్రశాంతిరెడ్డిలు తమ ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. కనుచూపుమేరలో ఎటు చూసినా పసుపు జెండాలు చేతబూనిన జన సందోహమే కనిపించగా,చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా ప్రచారంలో తాము ఓ భాగమంటూ పాదం కలిపారు. ఓ వైపు మంగళ వాయిద్యాల సవ్వడి.... మరో వైపు చిన్నారుల కోలాటాలు, ఎటు చూసినా సందడి వాతావరణం మధ్య వేమిరెడ్డి దంపతులు.. తాము గెలిస్తే ఎలాంటి సేవలు అందిస్తారో సగర్వంగా ప్రజలకు వివరించారు. అబ్బురపరిచే ఏర్పాట్లు ఒకవైపు.. విపిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలతో వస్తుండగా పల్లెజన సందడి మధ్య దువ్వూరు కళ్యాణ్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమం నభూతో నభవిష్యతి అన్నటుగా సాగింది. మైపాడుకు ఆరేడు కిలోమీటర్ల ముందు నుంచే వేమిరెడ్డి దంపతులకు అఖండ స్వాగతం పలికారు మైపాడు వాసులు. తమ ఆత్మీయాభిమానాలు చాటుతూ పూల వర్షం కురిపిస్తుండగా అభివాదాలు చేసుకుంటూ ప్రచార రథంపై ముందుకు సాగారు వేమిరెడ్డి దంపతులు. మైపాడు సెంటర్లో ప్రచారరథం పై నుంచి వేమిరెడ్డి దంపతులు ప్రసంగించారు. అవినీతిపరులైన ప్రసన్న, విజయసాయి రెడ్లను ఓడించండని మైపాడు వేదికగా అటు కోవూరు నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ప్రజానీకంతో పాటు నియోజకవర్గ వర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రసన్న కుమార్ రెడ్డి, విజయసాయి రెడ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లను అప్రమత్తం చేశారు. ప్రసన్న సాండ్ మాఫియా అయితే విజయసాయిరెడ్డి ల్యాండ్ మాఫియా అంటూ ధ్వజమెత్తారు. తమ పక్షాన నిలిచిన దువ్వూరు కళ్యాణ్ రెడ్డి పై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన ఆరోపణలకు దీటైన సమాధానాలిచ్చారు. అతని అవినీతికి వంత పాడితే మంచోళ్ళు వ్యతిరేకిస్తే చెడ్డోళ్లుగా ప్రచారం చేయడం ప్రసన్న అలవాటేనన్నారు. తాము చట్టబద్ధంగా వ్యాపారాలు చేసి డబ్బు సంపాదిస్తే ప్రసన్న ఇసుక, గ్రావెల్ కొల్లగొట్టి కోట్లు గడించాడన్నారు. తనకు మంత్రిని చేసిన తెలుగుదేశం పార్టీనే వెన్నుపోటు పొడిచి ప్రసన్న ఎన్ని పార్టీలు మారాడో ప్రజలు గమనిస్తున్నారని అసలు ప్రసన్న కుమార్ రెడ్డిని మించిన వెన్నుపోటుదారుడు లేడన్నారు వేమిరెడ్డి దంపతులు. విజయసాయిరెడ్డి ప్రసన్న కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎవరి బెదిరింపులకు భయపడకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ఓటర్లను కోరారు. – వైజాగ్ ల్యాండ్ కబ్జాలు చేసి నెల్లూరును దోచుకునేందుకు వచ్చిన విజయసాయిరెడ్డికి నెల్లూరు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మమ్మల్ని కోటీశ్వరులు అంటున్న విజయసాయిరెడ్డి వైజాగ్ లో ఏకంగా 150 ఎకరాలో ఓ ప్రయివేట్ యూనివర్సిటీ కడుతున్నాడని మాది ధర్మ సంపాదనైతే అతనిది అధర్మ సంపాదన్నారు. మే 14 తరువాత పారిపోయే అవినీతి పరుడైన విజయసాయి రెడ్డిని చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. రానున్నది చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమని చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు వేమిరెడ్డి దంపతులు. కేంద్రంలో ఎన్డీఏ రాష్టంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకొస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని సైకిల్ గుర్తు పై ఓటేయవలసిందిగా ప్రజలకు మనవి చేశారు. కోవూరు ఎమ్మెల్యేగా నెల్లూరు ఎంపీగా తమను గెలిపించవలసిందిగా వేమిరెడ్డి దంపతులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జనసేన నాయకులు హరిరెడ్డి తదితర నాయకులు వేమిరెడ్డి దంపతులను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా వేలాదిగా విచ్చేసిన ప్రజానీకానికి మనవి చేశారు. వేమిరెడ్డి దంపతులతో పాటు వారి తనయుడు అర్జున్ రెడ్డి, తనయ శ్రీమతి నీలిమారెడ్డి అల్లుడు శ్రీనివాసులు రెడ్డి తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు కార్డుకు ప్రత్యామ్నాయంగా గుర్తింపు కార్డులివే....

**-12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కు వినియోగానికి అవకాశం**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ రోజున ఓటరు గుర్తింపుకార్డుతో పాటు 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఈ దిగువ

మిగతా 2లో

## పారదర్శక, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగం సర్వం సన్నద్ధం. - జిల్లా ఎస్పీ అరీఫ్ హాఫీజ్



**నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్)**పారదర్శక, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ వెల్లడించారు. శుక్రవారం పోలీస్ కవాతు మైదానంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించి, ఎన్నికలకు సంబంధించి విధివిధానాలుపై దిశా నిర్దేశం చేశారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పరిస్థితులు.. పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసామన్నారు.పోలింగ్

మిగతా 2లో



# నెల్లూరు నియోజకవర్గం

## బిజెపికి ప్రత్యామ్నాయం ఇండియా కూటమే

## దేశ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## టిడిపి వైసిపి రెండు దగా కోరు పార్టీలే

## ఆత్మకూరు అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)**దేశంలోనే బిజేపికి దీటుగా నిలబడే ప్రత్యామ్నయం ఇండియా కూటమే అని ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పర చట్టాలను రూపొందించడంలో అమలు చేయడంలో గోరంగా విఫలం చెందింది అన్నారు. మత విద్వేషాలను, వై షమ్యాలను పురిగొల్పి దేశ ఐక్యతను నిర్వీర్యం చేస్తోంది అన్నారు. ఇక రాష్ట్రంలోనూ వైసిపి టిడిపి పార్టీలు రెండు దోచుకో అందిన కాడికి దాచుకో అన్న చందంగా దగా కోరులుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులు చేపట్టిన ఘనత, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకున్న పేదల పెన్నిధి లాంటి పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు వివేచనతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఇందిరమ్మ సుభిక్ష రాజ్యాన్ని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు.రాష్ట్ర విభజన తరువాత ప్రత్యేక హెూదా విషయంలో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ నిర్లక్ష్య ధోరణి అవలంబించడం దుర్మార్గం అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే నా వ్యక్తిగత అజెండాగా పనిచేస్తానని చేవూరు అన్నారు. నిస్వార్థపరుడు, ప్రజా సేవే పరమావధిగా భావించి ప్రజ్ఞ కలిగిన వ్యక్తి రాజును పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం శుభ రాజకీయాలకు నాంది అన్నారు. నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి కొప్పు ల రాజు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, తనను అపూర్వ ఆదరణతో అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి కోఆప్షన్ సభ్యులు వేము హరిబాబు, ఏఐసిసి పర్యవేక్షకులు చిరంజీవి, సుభాష్, అర్జున్, ఆత్మకూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేము ప్రవీణ్ అశోక్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తానికొండ దామోదర్ రావు,రాష్ట్ర సిపిఎం జే వి వి సభ్యులు వేము పెంచలయ్య, మండల మైనార్టీ జిల్లా కిసాన్ సభ్యులు షేక్ మస్తాన్, మద్దల మల్లికార్జునెడ్డి,జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు మూలి వెంకయ్య, మండల సిపిఎం కార్యదర్శి షేక్ అన్వర్ భాష, 5వ మహిళ సంఘ నాయకులు మూలి ప్రమీల, శ్యామలమ్మ, అరుణ, సిపిఎం పార్టీ సభ్యులు నాగులూరు వెంకటేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం-అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమని ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలో శుక్రవారం చేవూరు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, వైఎస్ఆర్సిపి పార్టీలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తేలేక పోయాయని అన్నారు. దేశంలోనే పేదల ప్రభుత్వం అంటే అది కాంగ్రెస్ పార్టీ నేనని ఆయన అన్నారు. నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పు రాజు కు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని చేవూరు శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేము హరి బాబు, సిపిఎం నాయకులు అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడానికి

## ఓటరు కార్డుకు ప్రత్యామ్నాయంగా గుర్తింపు కార్డులివే....

పేర్కొన్న గుర్తింపు కార్డులతో ఓటుహక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ చెప్పారు.

1). ఆధార్కార్డు
2). ఎంజిఎన్ఆర్ఈజిఎస్ జాబ్కార్డు
3). బ్యాంకు / పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్బుక్
4). కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీ చేయబడిన ఆరోగ్యబీమా స్మార్ట్కార్డు
5). డ్రైవింగ్ లైసెన్సు
6). పాన్కార్డు
7). ఎన్పిఆర్ (నేషనల్ పాపులేషన్ రిజిష్టర్) కింద ఆర్జిఐ (రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా) జారీ చేసిన స్మార్ట్కార్డు
8). భారతీయ పాస్పోర్టు
9). ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంటు
10). కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వం / పిఎస్యులు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫొటోతో కూడిన సేవా గుర్తింపుకార్డు
11). ఎంపిలు/ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపుకార్డులు
12). సామాజికన్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ జారీ చేసిన ప్రత్యేక వైకల్యం ఐడి (యుడిఐడి) కార్డు లు తప్పనిసరి.

## పారదర్శక, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసు

## యంత్రాంగం సర్వం సన్నద్ధం. - జిల్లా ఎస్పీ అరీఫ్ హాఫీజ్

స్టేషన్ పరిసరాలలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్టులు అమల్లో ఉంటాయన్నారు. సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వహిస్తూ, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా చివరి క్షణం వరుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.బారికేడింగ్ ఉండేలా క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని, మహిళలు, వృద్ధులు పట్ల మర్యాదపూర్వకంగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రంలోనికి వెళ్ళరాదు.

మంచినీళ్లు బాటిల్స్, ఇంకు సీసాలు, బాల్ పెన్నులు మరియు మొబైల్ ఫోన్లు మొదలైన వాటిని అనుమతించకూడదని,

200 గజాలలోపు జన సమూహం లేకుండా చూసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఇతర అడ్డంకులు కల్పించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సి.సి కెమేరాలు, బాడీవార్న్ కెమేరాలు వినియోగించి అవాంఛనీయ ఘటనలు, నేరాలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భారత ఎన్నికల సంఘం ఇచ్చిన నియమనిబంధనలను అందరూ తప్పక పాటించాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు, ప్రజలు పోలీసు వారికీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం, నగదు రవాణా జరగకుండా విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.

జిల్లాలో ఎన్నికల నిమిత్తం ప్రత్యేక అధికారులుగా నెల్లూరు పట్టణం నియోజకవర్గానికి డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ కు వీరాంజనేయరెడ్డి, ఆయా పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు పోలీస్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్)సౌజన్య, అడిషనల్ యస్.పి.(ఏ ఆర్) శ్రీనివాసరావు, సబ్ డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం

## టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి



**వరికుంటపాడు మేజర్ న్యూస్** వరికుంటపాడు మండలం సాతువారిపల్లి గ్రామంలో మేకపాటి శాంతి కుమారి ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి శాంతకుమారి, ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నటువంటి ఈ సమరంలో ప్రజలందరూ ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టాలని ఆమె కోరారు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందని, ఈ మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాకర్ల సురేష్ ను ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎంపీగా గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందనిఅన్నారు అభివృద్ధికి నోచుకోని శివారు గ్రామమైనటువంటి శాతువారి పల్లి అభివృద్ధికి నేను అండగా ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తులసి నారాయణ, పుట్టు తిరుపతయ్య,తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, వెమావరపు వెంకటరత్నం తదితర టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## అల్లూరు లో ఆర్యవైశ్యల ఆత్మీయ సమావేశం

## పాల్గొన్న అతిధులు పోతుగంటి

## ఆలేఖ్య,శ్రీరామ్ మాల్యాద్రి,

## బీద గిరిదర్,వేమిరెడ్డి కోటా రెడ్డి,వాకాటి ,వినీత్ రెడ్డి,



కావలి మేజర్ న్యూస్: కావలి నియోజకవర్గం అల్లూరు మండలం లో శుక్రవారంరానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆర్యవైశ్యలు అంత సమిష్టిగా టీడీపీ ఉమ్మడిఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కావ్యా కృష్ణారెడ్డి కి,ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించవలసిందిగా వక్తులు కోరారు.వక్తలు కావలి మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి ఆలేఖ్య,శ్రీరాం మాల్యాద్రి మాట్లాడుతూ,వైసీపీ ప్రభుత్వం చెప్పేదిదానికి,చేసేదానికి చాలా తేడా ఉంది.. గత ఎన్నికల లోజగనన్న వదిలిన బాణం షర్మిల కావలి ప్రచారంలో శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహము సెంటర్ లో వైసీపీ ప్రభుత్వం రాగానే వైశ్యు లైన గ్రంధి యానాది శెట్టి తనయ ఆలేఖ్యకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి అధికారం రాగానే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మొండిచేయి చూపించారు. బిట్రగుంట ప్రసన్న వెంకటేస్వశర స్వామి ఆలయ చైర్మన్ రెండు పర్యాయాలు పనిచేశానని నేను చైర్మన్ గా ఉన్నప్పుడు జీరో బ్యాలెన్స్ గా ఉంది నేను దిగిపోయేసరికి నాలుగు కోట్లు పై చిలుకు నిధిని ఏర్పాటు చేశామని, ఆలయ అభివృద్ధికి తోడ్పడ్డామనిశ్రీరాం మాల్యాద్రి తెలియజేశారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో వాసవి అమ్మవారు ఆత్మార్పణ దినమును ప్రభుత్వ దినముగా ప్రకటించడం ఆర్యవైశ్యులకు సంతోషకరం, వైశ్యులకు అండగా ఉంటామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ పలు వేదికలపై చెప్పడం చాలా సంతోషం దగ్గ విషయం, కావలిలో వైసీపీ ప్రభుత్వం దందాలు చేస్తూ దోసుకోవడమే తప్ప అభివృద్ధి చేయడం శూన్యమని,తెలిపారు. రానున్న ఎన్నికల లో స్వచ్ఛశీలుడు ఏ కేసులు లేకుండా విద్యావంతుడు కావలి అభివృద్ధి చెందాలంటే కావ్య కృష్ణారెడ్డికి అలాగే జిల్లాలో పలు గ్రామాల్లో వాటర్ ప్లాంట్ లు పెట్టి పలు కార్యక్రమాలు నిర్వహించి మనసున్న మంచి వ్యక్తి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సైకిల్ గుర్తుపై వేసి గెలిపించుకోవాల్సనిధిగా పేర్కొన్నారు.అల్లూరులో పొట్టి శ్రీరాములు విగ్రహోము స్థాపనకు మా సహోయ సాగర్ ఎల్లప్పుడూ ఉంటాయని,ఆర్య వైశ్యులు పట్లమాకు చాలా గౌరవము,అభిమానం ఉంది అని,మీరు స్వచ్ఛందంగా సమాజ సేవకులుఅని కావ్య కృష్ణారెడ్డి అల్లుడు వాకాటి వినీత్ రెడ్డి, వేమిరెడ్డి కోటారెడ్డి బీద గిరిధర్ పేర్కొన్నారు.బీదగిరి మాట్లాడుతూ, అల్లూరు మండలంలో వ్యాపారస్తులకు అండగా ఉంటామని ఏ సమస్య వచ్చిన మీకు నేను అండగా ఉండి పరిష్కార%శీ% చేస్తానని హామీ ఇచ్చాడు,ఈ ప్రభుత్వంలో వ్యాపారస్తులు వేధిస్తున్నారని బెల్లం అమ్మకాలపై కొదవ వ్యాపారస్తులపై పలు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.కావలిలో తెలుగుదేశం పార్టీకి వైశ్యులంతా ఏకమై ఎమ్మెల్యే ఎంపీ గెలుపుకై వయసులంతా ఏకదటిపై వచ్చారని చాలా సంతోషకరమైన తెలిపారు ఇక్కడ కూడా అల్లూరు మండలం లో వైద్యులంతా సమిష్టిగా కృషిచేసి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని వక్తలు తెలిపారు.

### ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్)**:సంగం మండలం దువ్వూరు, గాంధీజన సంఘం, పెరమన గ్రామాలలో మాజీ మంత్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ఆరు సూత్రాల ప్రణాళిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ డి సి సి బి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి , జనసేన ఇన్చార్జి శ్రీధర్ ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జి రెడ్డి,మారెల్ల శ్రీనివాసులు,హజరత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,కోటయ్య, దయాకర్ గౌడ్,మాణికల కృష్ణ మూర్తి,నెల్లూరు శేషయ్య,కృష్ణ, పిట్టు రేణుకా రెడ్డి,పట్టాభిరామిరెడ్డి,వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## రైతులకు రెండు లక్షల రుణమాఫీ



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–**కోవూరు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వస్తుందా అని చూస్తుంటే మరోపక్క రాష్ట్రం కోవూరులో జరుగుతున్న ఎన్నికల వైపు చూస్తోందని ఇండియా కూటమి అభ్యర్థ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని దామరమడుగులో ఎన్నికల ప్రచారాన్ని కూటమి పార్టీ సిపిఎం తో కలిసి నిర్వహించారు. ప్రజలు ప్రచారానికి బ్రహ్మరథం పడ్డారు. దారి పొడుగునా వృద్ధులను వికలాంగులను వ్యాపారస్తులను పలకరిస్తూ ఆయన ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జక్కా వెంకయ్య దామరమడుగులో పుట్టడం ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. జిల్లాకే వన్నె తెచ్చిన నాయకుడు వెంకయ్య అని కొనియాడారు. ఆయన గ్రామంలో తాను ప్రచారం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలుగా వైఎస్ షర్మిల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఆమె ఆదేశాలతో కోవూరు నియోజకవర్గ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నాను అన్నారు. మనుబోలు మండలం అక్కంపేట జన్మించిన తాను ఊరు రుణం తీర్చుకోవాలని ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. సామాన్యుడిని అయినప్పటికీ తన ప్రజలు పడుతున్న కష్టాలను చూసి తట్టుకోలేక గ్రామంలో తాగునీరు కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొట్టమొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం ఉచిత బస్ సర్వీసుల సైతం ప్రారంభించాను అన్నారు. సర్పంచ్ గా ఇన్ని సేవా కార్యక్రమాలు చేసిన తాను ఎమ్మెల్యే అయితే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కోవూరు నియోజకవర్గంలో చేపడతానన్నారు. భారతీయ జనతా పార్టీ మతసామరస్యానికి భంగం కలిగించేలా చీకటి చట్టాలను తీసుకువస్తోందన్నారు. అటువంటి పార్టీకి తెలుగుదేశం జనసేన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తున్న అన్నారు. ప్రజలు వారికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. రాష్ట్రాన్ని అనివార్య కారణాలతో కాంగ్రెస్ పార్టీ విడదీసినప్పటికీ పది సంవత్సరాలు ప్రత్యేక హోదా రాయితీలు ఇచ్చేలా చట్టంలో పొందుపరిచింది అన్నారు. వాటిని సాధించుకోవడంలో టిడిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమయ్యా అన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని ధరలకు రెక్కలు వచ్చాయన్నారు. నిత్యవసరాలు పెట్రోల్ డీజిల్ మద్యం ధరలు విపరీతంగా పెంచి జగన్ సొమ్ము చేసుకున్నాడు అన్నారు. బిజెపితో పోరాడి హక్కులు సాధించుకోవాల్సి ఉండగా అందుకు భిన్నంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళ కాళ్ళకు మోకరిల్లింది అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రభుత్వం నేను కారుస్తోంది అన్నారు. సామ్ అధికారంలోకి వచ్చిన వెంటనే కరువు పని కూలీలకు 400 కూలీ అందిస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రతి ఇంటికి ఐదు లక్షల అందజేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి నాడు నేడు అంటూ పలు పాఠశాలను మూసి వేయడం దారుణం అన్నారు. ఇసుకను దోచుకొని జగన్ కోట్లు కొల్లగొట్టాడు అన్నారు. నాణ్యమైన ఇసుక పేదవారికి దొరకడం లేదన్నారు. ప్రతి పనిలోనూ కమిషన్ను తీసుకొని బాగా కూడా పెట్టారు అన్నారు. మరో అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూట్ కేసులతో ఎమ్మెల్యే పదవి తెచ్చుకున్నారన్నారు. వారు ఇద్దరూ ఇచ్చే డబ్బులు ప్రజలు తీసుకోండని ఓటు మాత్రం తనకే వేయాలని కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. నియోజకవర్గం తరఫున తాను నెల్లూరు పార్లమెంటు స్థానానికి కే రాజు కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నామని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్ చాన్, మస్తానయ్య ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించిన పసుపుదళం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:** టిడిపి గెలుపే పరమావధిగా బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పలు గ్రామాలలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా దామరమడుగు ఆర్ ఆర్ నగర్ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాపత్రాలను పంపిణీ చేస్తూ పార్టీ శ్రేణులతో ఎన్నికల ప్రచారం చేపట్టారు. టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి శ్రీరామరక్ష లాంటి మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను అమలు చేసుకోవడానికి మే 13 వ తేదీ వేసే ఓటే దానికి తుది నిర్ణయమన్నారు. టిడిపి నాయకుల .అనంతరం కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నీ సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలనీ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి రావాలి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావాలని కోవూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని హరిజనవాడ నుండి చెన్నూరు రోడ్డు వరకు భారీ రోడ్ షో జరిగింది. మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి, నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీల పేరుతో రైతులను ముంచింది చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షాహుల్, శివ కుమార్ రెడ్డి, యానాద్ రెడ్డి, శ్రీదేవి, షకీలా బేగం, అనంతమ్మ, జయంతి, చీర్లప్రసాద్ యాదవ్ ,మూర్ల మురళి, చెర్లో సతీష్ రెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, పెద్ద అల్లా బక్షు, చిన్న అల్లాబక్షు, రహమత్, నరసింహారెడ్డి, జయరాం రెడ్డి, రమేష్, మహబూబ్ బాషా, తిరుపాల్రెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మత్స్య కారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## -నారపరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి



**ఇందుకూరు పేట (మేజర్ న్యూస్ )**మత్స్య కారులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అండగా ఉంటానని కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇందుకూరుపేట మండలం లోని ఇందుకూరు పేట, మైపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సమస్య లతో కొట్టు మిట్టాడుతున్న మత్స్య కారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే పేదలకు మంచి జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తోందన్నారు.ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందన్నారు. దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హోదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హోదా కలిగిన రాష్టాలకు రుణం గా ఇస్తామన్నారు.ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదన్నారు.ప్రస్తుతం రాష్ట్రము లో జరిగే అవినీతి, అక్రమాలకు ఇక తావు ఉండదన్నారు.ఇసుక, మట్టి మాఫియా లకు అడ్డుకట్ట వేస్తామన్నారు.తన తండ్రి పేరు మీద ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజన్న జలధార పేరుతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసారన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదువు కునే విద్యార్థుల కు రాష్ట్రము లోనే మొదటి సారిగ ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత తనదేనన్నారు. కరోనా విపత్తు సమయం లో కరోనా బాధితులను తమ వంతు సాయంగా వందలాది మందిని ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో అరాచకపాలన అంతమొందించాలి

**-తెలుగుదేశంతోనే సుపరిపాలన, ప్రజాపాలన**
**-కరటంపాడులో బ్రహ్మరధం**
**-మాజీ మంత్రి "ఆనం"**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దోపిడీల, మాఫియాల, వైసిపి దుష్టపాలనకు చరమగీతం పాడాలని, ఈ అరాచకపాలనను అంతమొందించాలని,నిష్కళంకులు ప్రజాప్రతినిధులుగా కావాలా, నిందితులు కావాలా యోచించాలని, ఆదరించి అభిమానిస్తే అన్నివర్గాల సంక్షేమానికి, ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఆత్మకూరు మండలంలోని కరటంపాడు, బి.చిరువెళ్ళ, మహిమలూరు, బసవరాజుపాళెం, రామస్వామిపల్లి, బంట్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జనసందోహంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనంకు బ్రహ్మరధంపట్టారు. గజమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతాలు, మహిళల మంగళహారతులతో ఆనం ప్రచార కార్యక్రమం సాగింది. కరటంపాడులోని అన్నిప్రాంతాల్లో ఆయన పర్యటించగా విశేషస్పందన లభించింది. ఈసందర్భంగా రామనారాయణరెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో దుష్టపాలకులను సాగనంపేందుకు, ప్రజాస్వామ్యపరిరక్షణకు తెలుగుదేశం, బిజెపి, జనసేన ఐక్యకూటమిగా ఏర్పాడాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. వైసిపిపాలనలో తీవ్రంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని,విద్యుత్,గ్యాస్, నిత్యావరసరసరుకులు, ఆర్టీసీ ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలంటే అందరూ యోచించిన కూటమి అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని ఆనం కోరారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో తాను ప్రజల అవసరాలను బట్టి విద్య,వైద్యం, పాలన, సాగు,తాగునీరు, రవాణా తదితరాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధిని పరుగులు తీయించానని, అతిపెద్ద హాస్పిటల్, అనేక విద్యా, సాంకేతిక, గురుకుల విద్యాసంస్థలు, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, భారీ వంతెనలు, భవనాలు, తాగు,సాగునీటి ప్రాజెక్టులు,పథకాలు, పంపింగ్‌స్కీమ్‌లుత దితరాలన్నీ సాధించానని, ఇంకా ఉన్న అవసరాలను గుర్తించానని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నింటిని సాధిస్తానని, పెండింగ్‌లో ఉన్న నడికుడిరైలు మార్గం, సోమశిల జలాశయమరమ్మత్తులు, సోమశిల హైలెవల్‌కెనాల్ పూర్తిచేయడం తదితరాలను తప్పక సాధిస్తానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి,తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి నాయకులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, వేమన రామచంద్రరావు, పఠాన్‌సాబ్జాన్‌ఖాన్, హనీఫ్,నజీర్‌బాషా, వల్లూరు వెంకటరమణారెడ్డి, మద్దినేని నారాయణ, కె.రమణమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, మెంతెం వేణుగోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సుందరరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రమణయ్యనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన కళాసంఘ అధ్యక్షుడు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అనంతసాగరం మండల కళాకారుల సంక్షేమసంఘ అధ్యక్షుడు కొమార వెంకట్రాయులు శుక్రవారం తెలుగుదేశంలో చేరారు. మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె ఆనం కైవల్యారెడ్డి సమక్షంలో వెంకట్రాయులు టిడిపిలో చేరారు. కైవల్యారెడ్డి ఆయనకు టిడిపి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిల విజయం కోసం శక్తివంచనలేకుండా కృషిచేస్తానని వెంకట్రాయులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఆత్మకూరు అభివృద్ధి



**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి**

**మర్రిపాడు (మేజర్ న్యూస్)**కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన మర్రిపాడులో ప్రచారంలో పాల్గొనే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలెక్టర్ గా 1988 నుంచి 1992 వరకు పనిచేసిన కొప్పుల రాజు కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా ఉంటున్నారన్నారు. ఆయన జిల్లాకు చేసిన సేవను మరొకసారి గుర్తు చేశారు. సంపూర్ణ అక్షరాస్య సారా ఉద్యమం నిర్వహించి ప్రత్యేక గుర్తింపున ఘనత రాజుకు దక్కిందన్నారు. అందుకు సంబంధించి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా ఆయిల్ ను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయడంతో చాలా సంతోషకరమన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనిప్రత్యేక శ్రద్ధ చూపారు. అలాగే 30 వేల గ్రామ సంస్థలను 1000 మండల సమైక్యలను ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా 100 కోట్ల రుణాలు అందించే వాటిని ఐదు సంవత్సరాలలో 15,000 కోట్లకు పెంచి గ్రామీణ పేదరికం తొలగించడంతో ఎంతో పాటు పడారని వివరించారు. ఆ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సూచనల ప్రకారం మహిళా సంఘాలకు పావలా వడ్డీ 0 వడ్డీ పథకం అమలులోకి వచ్చింది. పేదలకు భూముల పంపకములను సమస్యలను పరిష్కరించడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రత్యేకంగా మర్రిపాడు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాజు సతీమణి




దమయంతి మాట్లాడుతూ మరొకసారి భర్త చేసినటువంటి సేవలను గుర్తు చేశారు. మర్రిపాడు లో ఆమె చేసిన ప్రచారం అందరిని ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా చేసింది. ఈ సందర్భంగా మర్రిపాడు సెంటర్లోని ప్రతి దుకాణాల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేయడం జరిగింది. దీంతోపాటుగా ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి ఆమెతో కలిసి కరపత్రాలు అందజేయడంతో ప్రచారం ముమ్మరంగా ఊపు అందుకుంది. గత కొంతకాలంగా చేవూరు శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగానే ఉంటుండడంతో మండల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలో సిపిఎం నాయకులు మూలివెంగయ్య ప్రమీల శ్యామలమ్మ తదితరులు పాల్గొని శ్రీధర్ రెడ్డి కి అండగా నిలబడ్డారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## వైసిపి అభ్యర్థులను గెలిపించాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రజలంతా వైసిపి అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చి రానున్న ప్రభుత్వంలో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకొని మరింతగా ప్రయోజనాలు పొందాలని, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య తదితరులు కోరారు. శుక్రవారం మండలంలోని బట్టేపాడులో డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికెళ్ళి వైసిపి కరపత్రాలను అందజేశారు. వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాలు, సంస్కరణలు, కొత్త వ్యవస్థల గురించి వారు వివరించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటుండడం, సమస్యలపరిష్కారానికి, ప్రజావసరాలు తీర్చేందుకు గ్రామవారీగా మ్యానిఫెస్టో రూపొందించి రానున్న ఐదేళ్ళలో అమలుకు సమాయత్తం కావడం తదితరాలను ఆయన ప్రజలకు వివరించి అందరూ మళ్ళీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేలా వైసిపి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మాజీ ఏఎంసి చైర్మెన్ ఐవిఆర్ తెలుగుదేశంలో చేరిక-వైసిపికి బారీషాక్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణానికిచెందిన సీనియర్ నాయకుడు, వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి వైసిపిని వీడి మాజీ మంత్రి, నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. ఇందూరు స్వగృహంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రమణారెడ్డి పట్టణంలోని వివిద సామాజికవర్గాలకు చెందిన తన అనుచరులతో ఆనం సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ రామనారాయణరెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆనం విలేకరులతో మాట్లాడుతూ ఇందూరు వెంకటరమణారెడ్డి తమ అనుచరులతో టిడిపిలో చేరడం సంతోషదాయకమని పేర్కొన్నారు. వారి చేరిక పార్టీబలోపేతానికి, ఎన్నికల్లో మరింత ప్రయోజనం కలిగేందుకు దోహదపడుతుందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మెట్టుకూరు ధనుంజ యరెడ్డి, ఆనం మురళీరెడ్డి, తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, చల్లారవికుమార్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, దోర్నాదుల సురేష్‌బాబు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కై ఎమ్మార్పీఎస్ నేతలు ముమ్మర ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వింజమూరు మండలంలోని చింతలపాలెం, క్రిస్టీపురం ,గుండెమడకల,మాధవ నగర్ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కై ఎమ్మార్పీఎస్ నేతల ప్రచారం చేపట్టేరు.ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ మాదిగ,పాల్గొని మాట్లాడుతూ,టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నేతలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా ఎమ్మార్పీఎస్ ప్రతి మాదిగ పల్లెల్లో గడపగడపకు ప్రచారం చేస్తూ నియోజకవర్గంలోని మాదిగలను ఏక తాటిపైకి వచ్చి మాదిగల ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటాలని పిలుపునిచ్చారు టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ,ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే మాదిగల గెలుపుగా భావించి ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణ పై స్పందించని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన ద్వజం ఎత్తారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే మన మాదిగల భవిష్యత్ మారుతుందని ఇప్పటి కైన మాదిగలు ఒక్కసారి మన మంచి కోరేవారికి అండగా ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో,ఎంఎస్పీ సీనియర్ నాయకులు వడ్లపల్లి కృష్ణయ్య మాదిగ,గొల్లపల్లి చినపెంచలయ్య మాదిగ,వడ్లపల్లి నరసింహులు మాదిగ,గొల్లపల్లి నాగరాజు మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ,దుద్దుకూరి నాగరాజు మాదిగ,ఎంఎంఎస్ నాయకులు వడ్లపల్లి ప్రసాద్ మాదిగ,గొల్లపల్లి నాగబాబు,గొల్లపల్లి వెంకటరమణయ్య,దియ్యాల నాగరాజు,గొల్లపల్లి చిరంజీవి ,గ్రామంలో మాదిగ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ పై అవగాహన పెంచుకోవాలి

### సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్**సత్వర న్యాయం కొరకు లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలని కావలి లోక్ ఆ దాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి తెలిపినారు ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేకుండా ఆపిల్ లేని అంతిమ తీర్పును లోక్ అదాలత్ లో ఇవ్వడం జరుగుతుందన్నారుకావలి సబ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తుల ఆధ్వర్యంలో రాజీలు ద్వారా పరిష్కారం మార్గం దొరుకుతుందన్నారుఉచిత న్యాయ సలహాలు న్యాయ సహాయము నిరుపేదలకు అందజేస్తారని తెలిపారుసత్వర న్యాయం కొరకు కక్షిదారులు నిరుపేదలు దీనిని వినియోగించుకోవాలని కోరినారు

## సైకిల్ కి ఓటేయండి సైకోను ఇంటికి పంపండి - కలివేల



**సీతారాంపురం మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు సైకిల్ కి ఓటేసి సైకో జగన్ ను ఇంటికి పంపాలని మాజీ జెడ్పీటిసి సభ్యురాలు కలివేల జ్యోతి తెలిపారు. శు క్రవారం నాడు మండల కేంద్రమైన సీతారాంపురంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూఉదయగిరి ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలిస్తే సీతారాంపురం మండలం మరింత అభివృద్ధి చెందుతుందని మాజీ జెడ్పీటిసి సభ్యురాలు కలివేల జ్యోతి తెలిపారు. సీతారాంపురంలోని పలు వీధుల్లో కాకల గెలుపు కోసం కలివేల జ్యోతి ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కాకర్ల సురేష్ వల్లే సాధ్యమని తెలిపారు.. అన్ని వర్గాల ప్రజలు జూన్ 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి సైకో జగన్ను ఇంటికి పంపాలని తెలిపారు.

## మద్యం దుకాణాల్లో నిబంధనలు బేకాతా ర్

## విచ్చలవిడిగా బెల్టు దుకాణాలకు మద్యం తరలింపు







**జలదంకి, మేజర్ న్యూస్ :-** మండల కేంద్రమైన జలదంకి లోని ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ఉద్యోగులు ఎక్సైజ్ నియమావళిని బేకాతరు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మద్యం దుకాణాలను టార్గెట్ విధించారు. అయితే ఈ ఈ ప్రభుత్వం మద్యందుకాణం మాత్రం రాత్రికి రాత్రి మద్యం కేసులు బెల్టు దుకాణాలకు వెళుతున్నాయి. ఉద్యోగులు కమిషన్లకు కక్కుతి పడి మద్యమును అక్రమంగా వి క్కిరిస్తున్నారు. ఉదయం 11 గంటలకు వచ్చి మద్యం తాగే వారికి సక్రమంగా దొరకటం లేదు 11 గంటలకు షాపు తీసి రెండు గంటలు మాత్రమే ఉంచి టార్గెట్ అయిపోయిందని షాపు మూసేస్తున్నారు. దుకాణంలో నుండి బెల్ట్ షాపులకు చలవిడిగా చేరవేర్చడంపై గ్రామంలోని ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్, సబ్,తఅధికారులు, స్పందించి జలదంకి ప్రభుత్వ మద్యం దుకాణాలో జరుగుతున్న అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉంది.

## జన్మ భూమి రుణం తీర్చుకోవడానికి మీ ముందుకు వస్తున్న నా భర్త కాకర్ల సురేష్ గారిని గెలిపించండి.

### జమ్మలపాలెం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో కాకర్ల ప్రవీణ.



**జలదంకి,మేజర్ న్యూస్ :-**ఉదయగిరి నియోజక వర్గం అన్ని రంగాలలో బాగా వెనుక బడి ఉంది అన్ని ఉదయగిరి నియోజక వర్గం ఎన్డీయే అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ తెలిపారు.ఆమె జలదంకి మండలం లోని జమ్మలపాలెం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.తెలుగు దేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయగిరి నియోజక వర్గంలో ప్రజలు ఫ్లోరిన్ వాటర్ సమస్యతో బాధపడుతున్నారు అన్ని నా భర్త కాకర్ల సురేష్ గారిని గెలిపిస్తే 50 కుటుంబాలు ఉన్న గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తాము అన్ని తెలిపారు. యువకులు,మహిళలు,అవ్వతాతలు కాకర్ల సురేష్ గారి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అన్ని తెలిపారు.నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అతనికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపిస్తే ఉదయగిరి నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తారు అన్ని తెలిపారు.సైకిల్ గుర్తు కు మీరు వేసే ఓటు మీ అభివృద్ధికి దోహద పడుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల కోటేశ్వర రావు, ఎస్ మనోజ్, కె.శ్రీకాంత్,ప్రభాకర్, పి.మాలకొండయ్య,జాజుల హరి,పవన్, అశోక్, మహేంద్ర,శ్రీను,మండల టీడిపి,జనసేన,బిజేపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# కావలి నియోజకవర్గం

## ముగ్గురు వైసీపీ వార్డు మెంబర్ల తో సహా పలువురు టీడీపీ లో చేరిక.

## గౌరవరంలో బలహీనమై పోతున్న వైసీపీ.

## భారీ మెజారిటీ సాధించే దిశగా టీడీపీ.



**కావలి మేజన్ న్యూస్:**కావలి రూరల్ మండలం గౌరవరంకు చెందిన ముగ్గురు వైసీపీ వార్డు మెంబర్లతో సహా పలువురు వైసీపీ ముఖ్య నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం గౌరవరంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో వైసీపీ వార్డు మెంబర్ కూసిపాటి సుభాష్ చంద్ర, కే. రాఘవేంద్ర, పోట్లూరి కోటయ్య లతో పాటు దేవరపల్లి పుల్లయ్య, కూసిపాటి యానాది, గంగుల సుమన్, శెట్టిపల్లి అన్నమయ్య,ఏ. ప్రశాంత్, కామేశ్వరరావు, టి. మాల్యాద్రి, శ్రీకాంత్, తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. దీనితో గౌరవరం లో వైసీపీ బలహీన పడిపోయింది . నిత్యం టీడీపీ లోకి చేరికలతో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీ సాధించే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.ఈ కార్యక్రమంలో గౌరవరం టీడీపీ నాయకులు సూరే శ్రీనివాసులు రెడ్డి, మేదరమిట్ల శ్రీనివాసులు రెడ్డి, మేదరమిట్ల ఈశ్వర్ రెడ్డి, భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు గృహ సారధులు ఒక వాలంటీర్ తో సహా 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

## రోజురోజుకి నమ్మకాన్ని కోల్పోతున్న వైసిపి.

## వైసీపీకి వణుకు పుట్టిస్తున్న కావ్య ప్రచార జోరు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో నలుగురు గృహ సారధులు ఒక వాలంటీ తో సహా మొత్తం పది వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరి వైసిపికి భారీ షాక్ ను ఇచ్చిన ఇచ్చారు. అంతేకాకుండా 19వ వార్డుకు చెందిన వాలంటీర్ సుషన్న గృహసారథులు రాజా, వైష్ణవి ,ఏషియా, దివ్య తేజ, వైసీపీ కుటుంబ సభ్యులు జాన్ ,సురేష్, యోహాన్, బి సుశీలమ్మ , రమణమ్మ , రత్నం శ్రీనివాసులు, కృపమ్మ ఏ. రాజశేఖర్, అఖిల, ప్రశాంతి తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం 19వ వార్డు నాయకులు ఏగూరు చంద్రశేఖర్ జలదంకి విజయ్ కుమార్, లుదియం, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువ వేసి సాధారణంగా ఆహ్వానించారు. పోలింగ్ ఘడియలు దగ్గర పడుతున్న సమయంలో వైసీపీని వీడి టిడిపిలో రోజురోజుకీ చేరడం వైసిపిలో కావ్య ప్రచారం జోరు వణుకు పుట్టిస్తుంది. పెరుగుతుండడంతో టిడిపి లో రోజురోజుకు వలసలు పెరుగుతుండడంతో తెలుగు తమ్ముళ్లలను జోష్ నింపింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొదలకూరి కళ్యాణ్ కి జై కొడుతున్న కావలి ప్రజలు







**కావలి (మేజర్ న్యూస్ )** కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ నియోజకవర్గం లోని ఏ గ్రామానికి వెళ్లినా కూడా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థులు జాబితా లో కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పొదలకూరి కళ్యాణ్ పేరు ప్రకకటించడం తో నియోజకవర్గం లోని ప్రజలతో పాటు, బడుగు,బలహీన వర్గాల వారు, మైనారిటీ లు తమ సంతోషాన్ని వ్యక్త పరుచుతూ బాణ సంచాలు పేలుస్తూ, స్వీట్ లు పంచిన విషయం తెలిసిందే. తన నామినేషన్ కు ముందు నుంచే పొదలకూరి కళ్యాణ్ తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. నామినేషన్ రోజు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు వెళ్లి మద్దతు తెలిపారు. ఆ ఉత్సహన్ని చూసి గ్రామాలలో పొదలకూరి కళ్యాణ్ కి మరింత బలం పెరిగింది. గ్రామాలలో ప్రచారం చేస్తున్నప్పుడు ఇందిరమ్మ పరిపాలన, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలు కళ్యాణ్ కి వివరిస్తూ తమ ఓట్లు అన్నీ మీకే అని హామీ ఇస్తున్నారు. అరుంధతి, హరిజన వాడ లతో పాటు బి. సి. కాలనీ లకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు పొదలకూరి కళ్యాణ్ కి బ్రహ్మ రధం పడుతూ, జై కాంగ్రెస్, జై కళ్యాణ్ అన్నా , జై వై. ఎస్. ఆర్. అంటూ నినాదాలు వేస్తూ, బాణా సంచాలు కాలుస్తూ, కాంగ్రెస్ జండాలు పట్టుకొని పొదలకూరి కళ్యాణ్ తో పాటు ఆ ప్రాంతం వాసులు కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ, మనందరి ఓట్లు కళ్యాణ్ అన్నకే అంటూ, హస్తం గుర్తుకే మన ఓటు అంటూ ముక్త ఖంఠం తో చెప్పుతుండడం విశేషం. ఇదే విధంగా గా అన్నీ వర్గాలలో కూడా మార్పు వచ్చి పొదలకూరి కళ్యాణ్ కి నియోజకవర్గం లోని అన్నీ గ్రామాలలో మార్పు వచ్చినట్లయితే కావలి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ గెలవడం ఖాయం అని విశ్లేషకులు అంటున్నారు. ఒక పక్క ఇందిరమ్మ పరిపాలన, ఇంకో పక్క దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి పరిపాలన, మరో పక్క కళ్యాణ్ నియోజకవర్గం లోని కావలి మండలం లో స్థానికుడు కావడం కలిసి వచ్చింది. వీటన్నిటి తో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని చెప్పడం తో పాటు,ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామని . కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందని,దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను మళ్ళీ అమలు చేస్తామని చెప్పున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హోదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పధకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హోదా కలిగిన రాష్టాలకు రుణం గా ఇస్తామన్నారు.ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదని, నియోజకవర్గం లోని ప్రజలకు చెప్తుండడం తో ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది. ఇదే విదంగా నియోజకవర్గం లోని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేని పేస్టో ని ప్రజలు ఆదరించినట్లయితే కాంగ్రెస్ పార్టీ కి నియోజకవర్గం లో గెలుపుకు తిరుగులేదని, కాంగ్రెస్ పార్టీ తరపున కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ గెలవడం ఖాయం అని నియోజకవర్గం లోని అన్నీ గ్రామాలలో ప్రజలు ఆయా గ్రామాల అంగళ్ళు, రచ్చ బండలు దగ్గర, పొలాల్లో, ముఖ్యం గా మహిళ లు బారాకట్ట ఆడుకునే దగ్గర చర్చించుకోవడం గమనార్హం.

## కావలిలో జరిగిన హత్యలు దౌర్జన్యాలు వ్యాపారస్తులపై దౌర్జన్యాలు మీవి కావా కాదా...

## కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి పై ధ్వజమెత్తిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో బిజెపి నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు మాట్లాడారు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ మాట్లాడుతూ కావలి పట్టణంలో గత పది సంవత్సరాల్లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన దోపిడీలు, దారుణ హత్యలు, మారణ హోమము మరియు ఆర్యవైశ్యులపై దౌర్జన్యాలు ఆర్యవైశ్యుల దగ్గర కొన్ని కోట్లు వసూలు చేసి తక్కువ ధరకే స్థలాలు హైదరాబాదు, వైజాగ్ లో ఇప్పిస్తానని నిజం కాదా.... అవి అడిగితే వారిపై దౌర్జన్యానికి దిగడం నిజం కాదా... ఆర్యవైశ్యులను అధికారంలో ఉన్నాం కదా అని స్టేషన్లో బంధించి వారి దగ్గర బలవంతంగా ధనాన్ని వసూలు చేయడం నిజం కాదా... ఇవన్నీ చేసిన పాపాలు మీరు చేసి కావ్య కృష్ణారెడ్డి గెలుస్తాడని భయంతో ఆయనపై నిందలు వేయడం నిజం కాదా... అని ప్రశ్నించారు. అంతేకాకుండా కావలి పట్టణంలో ప్యాకేజ్ తీసుకొని నేను మాట్లాడుతున్నట్లు వైసిపి వారు చేస్తున్న ఆరోపణలపై నేను సవాల్ చేస్తున్నానని ఎమ్మెల్యేకివిసిరారు. నేను ఒక్క రూపాయి అయినా కావ్య కృష్ణ రెడ్డి దగ్గర ప్యాకేజీ తీసుకుంటే నా రాజకీయ జీవితానికి స్వస్తి పలుకుతాను మీరు సిద్ధమా.... అని సవాల్ విసిరారు. ఈ అరాచక పాలను పారద్రోలి అభివృద్ధి చేసే ప్రభుత్వం తెచ్చుకుందాం. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జగన్ కి ఇవే చివరి ఎన్నికలు: కావలి లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. డి. విల్సన్.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు పత్రికల సమావేశం నిర్వహించి స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో మాట్లాడారు. వైసీపీ అధినేత వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ఇవే చివరి ఎన్నికలు అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్ అభిప్రాయపడ్డారు.నెల్లూరు జిల్లా కావలి పట్టణం లో జరిగిన పాత్రికేయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ,జగన్ ఐదేళ్ల పాలన లో రాష్ట్రము అప్పుల ఊభి లో కూరుకు పొయ్యిందని ప్రతి ఇంటి పైన పది లక్షలు అప్పు ఉందని ఇవ్వన్నీ ఎలా తీరుతాయని విల్సన్ నిలదీశారు. బటన్ నొక్కడం ముఖ్య మంత్రి విధి కాదని రాష్ట్రానికి సంపద పెంచి ప్రజల్ని ఆదుకోవాలని అన్నారు. పెన్షన్స్ ఇవ్వడానికే ప్రతి నెల ప్రజల ఆస్తులు అయిన ప్రభుత్వ కార్యాలయాలు తనఖా పెట్టిన జగన్ మళ్ళీ తాను ముఖ్య మంత్రి అయితే తనఖా పెట్టడానికే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పెట్టాడని అన్నారు. అందులో భాగంగానే తన బొమ్మ వేసుకున్నాడని అన్నారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు భారత్ కి కృతజ్ఞత తెలిపిన విషయం గుర్తు చేస్తున్నాను అన్నారు.అదే విదంగా ముస్లీమ్ మహిళకు ఉపకరించే తలాక్, తలాక్ బిల్లు ఎందుకు తెచ్చారని అది ముస్లీమ్ మహిళా ప్రపంచం కి చేసిన మేలు కాదా అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు కంటే భారత్ లో మాత్రమే సురక్షితం గా వున్నారు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కి ఓటు కూటమి కి వెయ్యాలి అని పిలుపు ఇచ్చారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: దుంపల ఏసోబు



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వైఎస్ఆర్సిపి నాయకులు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి విధేయులు దుంపల ఏసోబు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు హరిజనవాడ మొదలుకొని ఎరికలపాలెం వరకు ఇంటింటికి వెళ్లి సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సహాయ సహకారాలతో జరిగిన అభివృద్ధిని వివరించారు. కరోనా కష్ట సమయంలో మంత్రి సహకారంతో గ్రామంలో కోడిగుడ్లు నిత్యావసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనకు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు గల తేడాను గమనించాలన్నారు.. ఈ ప్రచారంలో స్థానిక వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపినేతల ముమ్మర ప్రచారం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోసం ఆత్మకూరులో బిజెపి నాయకులు శుక్రవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి తరపున ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిల విజయం కోసం వారు వాడవాడలా పర్యటించి ఎన్నికల ప్రచారం సాగించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఆళ్ళ మధుసూధనరావు, నాగదాసరి విజయకుమార్, ఉదయగిరి ప్రతాప్ పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య మీద రౌడీ మూకల దాడినీ తీవ్రంగా కండిస్తున్నాం : రాష్ట్ర కన్వీనర్ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్.

**చేజర్ల, మేజర్ న్యూస్:** వెనకబడిన తరగతుల (బీసీల) గుండెచప్పుడు జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మీద గురువారం కాళహస్తి లో టీడీపీ రౌడీ మూకల దాడిని తీవ్రంగా కడిస్తున్నాం అని బిసి విద్యార్థి యువజన రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఫ్యాను గుర్తుకు ఓటేసి... పేదల ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం...చేజర్ల ప్రచారంలో తూమాటి.



**చేజర్ల, మేజర్ న్యూస్:**ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరల పేదల ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని కోరుతూ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు తూమాటి వంశీకృష్ణారెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు , వైయస్సార్ సిపి నాయకులు గడ్డం మాలకొండ రెడ్డి, వంగవరపు దామోదర్ రెడ్డి, ఉడుత పుల్లయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యులు షేక్ బషీర్ అహ్మద్, సచివాలయం కన్వీనర్ పటాన్ రసూల్ ఖాన్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలనను అంతమొందించండి

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిఆనం రామనారాయణ రెడ్డి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం అరాచక పరిపాలన సాగించారని వైసీపీ ప్రభుత్వాన్ని అంతమొందించాలని మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరుటిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు తాను ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు తనను గెలిపించుకుంటే ఒక సేవకుడిగా పని చేస్తానని ఒక అవకాశం కల్పించాలని కోరారు ఏ ఎస్ పేట మండలంలో తను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మోడల్ పాఠశాల కేజీబీవీ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే సోమశిల ఉత్తర కాలువ ను పొడిగించి అనేక గ్రామాలకు జలాలను అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరి నాయుడు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఏలూరు మాల్యాద్రి నాయుడు సర్పంచ్ ఎం ధనమ్మ నాయకులు నంది వివేకానంద రెడ్డి అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హజరత య్యా బుజ్జి రెడ్డి కల్లూరు చెంచులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అలసి పోయా... ఈసారి ఆశీర్వదించండి- సోమిరెడ్డి.

**మూడు నిముషాలు పాటు భావో ద్వేగానికి గురైన సోమిరెడ్డి.**
**పొదలకూరులో భారీ బైక్ ర్యాలీ, బహిరంగ సభ.**
**జనసంద్రంగా మారిన పొదలకూరు పంచాయతీ బస్టాండ్ పట్టణ రోడ్లు.**





**పొదలకూరు (మేజర్ న్యూస్)** పేదల కోసం 40 ఏళ్లుగా పోరాటాలు చేసి ఆస్తులు పోగొట్టుకుని వరుస ఓటమిలతో తాను అలసి పోయానని, ఈసారి అత్యధిక మెజారిటీతో తనను ఆశీర్వదించాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి టీడీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గేట్ సెంటర్ కూడలి నుంచి ప్రచార రథంపై తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ తోపాటు మెయిన్ రోడ్డుపై ఎన్నికల ప్రచారం నిర్వహించి పంచాయతీ ఇస్లాండులో ఇ మహిరంగ సభ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై సోమిరెడ్డికి అణువణువుగా నాయకులు, కార్యకర్తలు, శాలువాలు, గజమాలలు, టపాకాయలు కాలుస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభలోని జన సమూహాన్ని చూసి తోడేరు రెడ్డికి నిద్ర పట్టదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన దగ్గరనుంచి కాకాణి ఇల్లు వెలవెలబోయిందని, తన ఇల్లు టిడిపి, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలతో కళకళలాడుతుండన్నారు. ప్రజలను, టీడీపీ నాయకులను చిత్రహింసలకు గురి చేసి అక్రమకేసులు పెట్టించిన కాకాణికి మనిషిగా బతికే హక్కు లేదన్నారు. జిల్లా చరిత్రలో ఇలాంటి దుర్మార్గుడు లేదన్నారు. ఉమ్మడి ఏపీలోనే ఇన్ని నేరాలు, ఘోరాలు చేసిన నాయ అడ మగ కానివారిని తనమీదకు ఉసిగొలిపిన నాయకుడు కాకాణే అన్నారు. కండలేరు సోమశిల దక్షిణ కాలువ నీటితో నాన్ డెల్టాను డెల్టాగా మార్చారన్నారు. 12వేల ఎకరాలను కాకాణి బీడు పట్టించాడన్నారు. మేరలు రుద్దుకుంటే జగను పేదలకు కట్టించిన ఇల్లు కూలిపోతున్నాయన్నారు. సర్వేపల్లిలో ప్రజాస్వామ్యాన్ని కాకాణి బూనీ చేశారు. పంటపాలెం, విరుపూరులో మద్యం కేసులో తన అనుచరులను కాకాణి జైలు పాలుజేశాడన్నారు. ఇసుక, తెల్లరాయి. భూ అక్రమాల తాము అధికారంలోకి రాగానే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయిస్తామన్నారు.

**కంటతడి పెట్టించిన సోమిరెడ్డి ఉపన్యాసం....**

టిడిపి నాయకులను, కార్యకర్తలను, అభిమానులను సోమిరెడ్డి ఉపన్యాసం చివరిలో కంటతడి పెట్టించింది మూడునిమిషాల పాటు భావోద్వేగాలకు గురైన సోమిరెడ్డి నేనేం పాపం చేశానని తనను ఎందుకు ఓడిస్తున్నారని భావోద్వేగంతో మాట్లాడారు. వైట్ క్వార్ట్జ్, ఇసుక. భూ అక్రమాలలో మంత్రి కాకాణి కోట్ల రూపాయలు గడిస్తుంటే జనం కోసం 40 ఏళ్లుగా పోరాటాలు చేస్తూ ఆస్తులు అమ్ముకుని వరుస అపజయాలతో తలెత్తుకోలేని స్థితిలో ఉన్న తన జీవితాన్ని సర్వపము చితం చేసిన తనకే ఎందుకిలా జరుగుతుందని మాట్లాడడంతో బహిరంగ సభలోని నాయకులు, కార్యకర్తలు ఈసారి గెలిచేది మీరే మిమ్మల్ని మేం గెలిపించుకుంటామంటూ ప్రోత్సహించి జయజయద్వారాలు పలికారు. తాను సర్వేపల్లి యాల్సినవన్నీ చేశానని ఇంకేం చేయాలని ప్రశ్నించారు. గెలిపించండి. లేదా ఇంత విషం ఇచ్చి చంపండి అన్న మాటతో నాయకులు కార్యకర్తలను కన్నీళ్లు తెప్పించింది.

వైసీపీ ఒక డ్రామా ట్రూప్ అని, జగనే ఒక నిర్మాత, డైరెక్టర్, యాక్టర్ అని తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ అన్నారు. వైసీపీని వీడడంతో తనకు స్వతంత్రం వచ్చినట్లు ఉందని అన్నారు. చేయాల్సినవన్నీ చేశానని ఇంకేం చేయాలని ప్రశ్నించారు. గెలిపించండి. లేదా ఇంత విషం ఇచ్చి చంపండి అన్న మాటతో నాయకులు కార్యకర్తలన కన్నీళ్లు తెప్పించింది.వైసిపి ఒక డ్రామా ట్రూప్ అని, జగనే ఒక నిర్మాత, డైరెక్టర్, యాక్టర్ అని తిరుపతి పార్లమెంటు ఎంపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ అన్నారు. వైసీపీని వీడడంతో తనకు స్వతంత్రం వచ్చినట్లు ఉందని అన్నారు. సీఎం జగనే జిల్లాలో కాం ట్రాక్టర్లతో సిలికా, వైట్ క్వార్ట్జ్, ఇసుక వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్ కూడా గెలవని వ్యక్తులు, సలహాదారులు ఎంపీలుగా ఉన్నారన్నారు. ఐదేళ్ల జగన్ అహంకార పాలనలో నాసిరకం మద్యంతో పేదల రక్తం తాగారన్నారు. సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ నిధులను దారి మళ్లించారన్నారు. వైసీపీ అభ్యర్థులు ఎంపీలుగా గెలిస్తే వారి బటన్ పుంగనూరులో పెద్దిరెడ్డి దగ్గర ఉంటుందన్నారు.మంత్రి కాకాణి తన తండ్రి ఏదో స్వాతంత్ర సమరయోధుడులాగా మండలంలో మూడు విగ్రహాలు పెట్టించాడని మంత్రి కాకాణి విగ్రహాల మంత్రా.. వ్యవసాయ మంత్రా.. అంటూ విమర్శించాడు. సూర్య చంద్రులు లాంటి చంద్రబాబు, పవన్ కళ్యాబ్లతో రాష్ట్రం దశ దిశా మారుతాయన్నారు మరో ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు సర్దార్ మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ అలయన్స్ ఇప్పటిది కాదని 1983 ఎన్టీఆర్ కాలం నుంచి ఉందన్నారు. ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు పంపడం, దుల్హన్ లాంటి పథకాలన్నీ ఆలయన్స్లో ఉన్నప్పుడు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు మస్తాన్బాబు, బొద్దులూరు మల్లికార్జున్నాయుడు, ఆదాల సుగుణమ్మ, కోడూరు బాస్కర్రెడ్డి, వీరాజశేఖర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఆనంకైవల్యారెడ్డి ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని నాగేంద్రపురంలో శుక్రవారం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి ముమ్మరంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటింటాప్రచారం సాగించారు. ఈకార్యక్రమంలో అధికంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొనడంతో ఆమె ప్రచారం హెూరెత్తింది. ఆమె ఇంటింటికెళ్ళి కలిసి కరపత్రాలు అందజేసి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఆమె మహిళలతో నిర్వహించిన ఈప్రచారానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, ఆత్మకూరు అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి, సేవాప్రదాత, అత్యంత సౌమ్యుడు తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిలకు సైకిల్గుర్తుకు ఓట్లేసి విజయం చేకూర్చి గతంలోలాగా అభివృద్ధి,సేవలందించే అవకాశం కల్పించాలని కైవల్యారెడ్డి ఓటర్లను కోరారు. గత పదేళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు మళ్ళీ అభివృద్ధి సాధించాలంటే నాన్నను అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చాలని కైవల్యారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, వడ్లమూడి వజ్రమ్మ, పెళ్ళూరు సునీత, కోటేశ్వరి, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ కేంద్రం భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**నగరంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ ,కౌంటింగ్ కేంద్ర రూములను జిల్లా ఎస్పీ హాఫీజ్ తనిఖీ చేశారు.బారికేడ్లు ఏ విధంగా ఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ కి ఇవిఎంబాక్సులు వచ్చే బస్సులను ట్రాఫిక్, తదితర వివరాలు క్షుణ్ణంగా ఆరా తీశారు.కళాశాల చుట్టుపక్కల ఏర్పాటు చేయనున్న మూడంచెల భద్రతను, సిసి కెమెరాల ఏర్పాటు ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ట్రైనీ ఐపిఎస్ లకు భద్రతా చర్యలపై సూచనలు ఇచ్చారు.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు, పరిసరాలు బందోబస్తు ఏర్పాట్లు, గార్డ్ పాయింట్ మరియు సిసి కెమెరాలు తదితర విషయాలు పరిశీలించి, భద్రత పరంగా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.స్థానిక పోలీసులు, కేంద్ర పోలీసు బలగాలు సమన్వయంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రహారా చేస్తు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఎస్పీ హాఫీజ్ ఆదేశించారు.

## పింక్ పోలింగ్ కేంద్రం ప్రారంభం

### - ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్






**నెల్లూరు, (మేజర్ న్యూస్)**2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను చైతన్యపరచి ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు.

శుక్రవారం నగరంలోని సంతపేట సెయింట్ జోసఫ్ బాలికల ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పింక్ పోలింగ్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓటర్లలో చైతన్యం కల్పించి ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు వినూత్నంగా చేపట్టిందని, ఈ మేరకు జిల్లాలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాన్ని అందంగా ముస్తాబు చేసి మహిళలకు ఆహ్వానం పలికేలా పింక్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సంతపేటలోని 30వ నెంబరు పోలింగ్ కేంద్రంలో మొత్తం 1353 ఓటర్లుండగా ఇందులో 756మంది మహిళా ఓటర్లు, 597 మంది పురుషులు ఓటర్లుగా ఉన్నారు. కలెక్టరు వెంట మున్సిపల్ సిటీ ప్లానర్ దేవీకుమారి, హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, బిఎల్‌వో మౌనిక తదితరులున్నారు.

# ఎన్నికల ప్రక్రియ పరిశీలనకు జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్




**నెల్లూరు (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను పరిశీలించడానికి జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. శుక్రవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించడానికి నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణను పరిశీలించడానికి అధికార బృందాలను నియమించడం జరిగిందన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ శనివారం నుండి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ పూర్తి అయ్యేంతవరకు పనిచేస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క నియోజకవర్గానికి నలుగురు అధికారుల తో టీమ్ లను నియమించడం జరిగిందన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి నియోజక వర్గాలకు ఎన్నికల సామాగ్రి బయలుదేరి సమయం నుండి ఓటింగ్ పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు పనిచేస్తు న్నాయా లేదా అనే విషయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల లోపల భాగంలో బయట ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించాలన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బంది సక్రమంగా వెళ్లారా లేదా అనే విషయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమాన్ని కూడా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు మార్చవలసిన పరిస్థితి వస్తే వెంటనే సంబంధిత నోడల్ ఆఫీసులకు తెలియ జేయాలన్నారు. ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల మరమ్మతులకు గురైతే బెల్ ఇంజనీర్ల సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన బస్సుల సమాచారం పరిశీలించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి రెండు బస్సులను సెక్టార్ ఆఫీసర్లకు రెండు వాహనాలు రిజర్వు లో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో 12వ తేదీ ఉదయానికి వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, నోడల్ ఆఫీసర్లు టి.బాపిరెడ్డి, ఎస్. రాజు, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాక్ విత్ వైఎస్ఆర్ కు అడుగడుగునా బ్రహ్మరథం





**నెల్లూరు, (మేజర్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్సీపీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి రావాలని కోరుతూ శుక్రవారం వాక్ విత్ వివిఎస్ఆర్ పేరుతో విజయసాయిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టిన పాదయాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం లభించింది. నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి లక్ష్మీ సెంటర్, కాపు వీది, ములుముడి బస్సు స్టాండ్ ,చిన్న బజార్, పెద్ద బజార్, విఆర్‌సి సెంటర్ వరకు నిర్వహించిన పాదయాత్రలో పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మనుక్రాంత్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,విజయసాయిరెడ్డి గారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి ప్రజలకు దారిపొడవునా కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలతో కలిసి అభివాదం చేస్తూ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎంపీ, ఏడు అసెంబ్లీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి ఓటుతో గెలిపించాలని కోరారు.


